తెలుగు కళాసమితి (న్యూ జెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రూ 300 గెలుచుకున్న రచన

# సత్త బ్రతుకే నయం

**—గిడుగు రాజేశ్వరరావు**

అప్పుడే పుట్టిన మేకపిల్లను చూస్తే నాకు సత్యమే గుర్తొస్తాడు.

నాగార్జున సాగర్‌లో కొన్ని ఏళ్ళు ప్రశాంతంగా గడిపిన సత్యాన్ని సిటీలో పడేసింది మా డిపార్ట్‌మెంట్. అద్దె ఇల్లు దొరక్క కాలుకాలిన పిల్లిలా తిరిగాడు.

రైసుమిల్లు వెనకాల వున్న కొన్ని వాటాలలో ఒక చిన్న వాటా అద్దెకు దొరికింది. ఆదివారం వస్తే ఆ అవకాశం వదులుకునే వాడు కాదు ఆ ఇంటి ఓనర్ బ్రహ్మానందం. తన నీడలో బ్రతికే అభాగ్యులంతా ఉమ్మడిగా ఉదయమే అతనికి దొరికిపోతారు. "ఈ కుళాయి కట్టలేదు. ఇక్కడ గోడకి మేకు కొట్టారు. వచ్చే నెల బాడుగ పెంచక తప్పదు" అంటూ అదరగొట్టేవాడు. అలాంటివాడు ఒక ఆదివారం సత్యాన్ని ప్రసన్నంగా పలకరించాడు.

"ఏమయ్యా సత్యం! సాగర్ నుంచి వచ్చిన వాళ్ళంతా సిటీలో ఇళ్ళో, మేడలో కట్టుకున్నారట. నువ్వు ఒక స్థలమైనా కొనుక్కున్నావా?" అని అడిగాడు. తల అడ్డంగా ఊపాడు సత్యం. భుజం మీద చెయ్యివేసి, వీధి చివరలో వున్న తన బావ మరది భీమశంకరం ముందుకు మెల్లగా తీసుకుపోయి నిలబెట్టాడు బ్రహ్మానందం. సత్యం కోసమే ఎదురుచూస్తున్నట్టు కూర్చున్న భీమశంకరం "రావోయ్, రా" అన్నాడు.

టేబుల్‌మీద విశాలంగా పరచిన కాగితంమీద రంగురంగుల గీతలు చూపుతూ "నసీర్ బండ దగ్గర అరవై ఇళ్ళ స్థలాలు కారుచౌకగా అమ్ముతున్నారు. గజం రెండు రూపాయిలంటే నమ్ముతావో లేదో. మా బ్రహ్మానందం నాలుగు స్థలాలు తీసుకుంటూ నీ సంగతి చెబుతే పిలిచాను. అటు రోడ్డు, ఇటు రోడ్డు. ఈ రెంటినీ కలుపుతూ వీథులు. సిటీ బస్సుకి దగ్గర" అన్నాడు కళ్ళలోకి చూస్తూ.

"ఒక్కరోజు వ్యవధి ఇస్తే ఆలోచిస్తాను. ఏమీ లేనివాణ్ణి" అన్నాడు సత్యం.

"అదుగో 30 నెంబరు నుండి 33 దాకా బ్రహ్మానందం జాగాలు. 34 నెంబరు నువ్వు తీసుకో. 35 నెంబరు ఒక ఆఫీసర్ చుట్టం అడిగితే కాదనలేక ఇచ్చేశాను" అని ఆశ రగిల్చాడు భీమశంకరం.

అప్పట్లో సత్యం నా దగ్గరకు వచ్చాడు. అతని ఆరాటం, అవస్థ అర్థం చేసుకున్నాను. ముగ్గురు పిల్లలు. సిటీలో ఇంకో పాతికేళ్ళ సర్వీసు సాగించక తప్పదు. రోజురోజూ పెరుగుతున్న అద్దె చెల్లించక తప్పదు. తీరా రిటైర్ అయితే తలదాచుకునే గూడు లేక అవస్థపడాలి. "నీకు ఆఫీసులో లోన్ వచ్చే ఏర్పాటు చేస్తాను. చాలకపోతే ఒకటో, అరో నే సర్దుతాను. చిన్న ఇల్లు కట్టుకో. కాబూలీవాడి రేట్లకు ఎక్కడా అప్పు చెయ్యకు" అని ప్రోత్సహించి ధైర్యం చెప్పాను.

ఒక ఏడాదిలో సిమ్మెంటు రేకులతో ఒక వంట గదీ, వరండా వేసి, కాంక్రీట్ స్లాబ్‌తో చిన్న గది కట్టుకుని తన ఇల్లు అనిపించుకున్నాడు. "ఇంకో చిన్న గది అద్దెకు ఇచ్చేలా కట్టండి. తోడుగా ఎవరైనా వుంటారు" అంది భార్య. "ఇంకో గది అంటే మాటలా! మనం ప్రశాంతంగా బ్రతికితే చాలులే" అన్నాడు సత్యం నిక్కచ్చిగా.

ఐదారేళ్ళలో రెండు మూడు ఇళ్ళు మాత్రమే దూరంగా వెలిశాయి. మిగతా జాగాల వాళ్ళంతా బాగా రేటు పలికాక అమ్మదల్చినవాళ్ళే. బ్రహ్మానందం, అతని భార్యా కారులో తరుచూ వచ్చి "భేష్! ఇక్కడ హాయిగా, ప్రశాంతంగా వుందోయ్. సిటీలో గోల తట్టుకోలేకపోతున్నాం. మా ఇల్లు అమ్ముకొని ఇక్కడ చిన్న ఇల్లు కట్టుకుని వుండిపోవాలనిపిస్తోంది" అంటూ నిరాశగా వున్న సత్యాన్ని ఉత్సాహపరచిపోతారు. పోతూపోతూ "కాస్త మా జాగాలు నీవే అనుకుని చూసుకోవాలి, ఎవరూ పాకలు వెయ్యకుండా" అని హెచ్చరించి వెళ్ళిపోతారు.

భీమశంకరం కాగితం మీద చూపిన రోడ్లు ఏవీ వాస్తవానికి లేవు. అవి గుంటలూ, గోతులూ. వాటిని పూడ్చి రోడ్లు వేస్తే తప్ప ఎవ్వరికీ వాటి స్వరూపం బోధపడదు. వాటిని రోడ్లుగా చూపించి, పంచాయతీ వాళ్ళచేత ఒప్పించి, నదునైన జాగా ప్రతీ అంగుళం డబ్బుగా మార్చుకున్నాడు భీమశంకరం.


సంవత్సరానికోమారువచ్చి ఇంటిపన్ను వసూలు చేసి పోయే పంచాయతీవాళ్ళు ఒక మారు పన్ను హెచ్చింపు నోటీసు ఇచ్చారు. లబోదిబోమంటే ఒక వంద తగ్గించి, అలా దయచూపినందుకు ఒక వంద పారితోషికం వసూలు చేశాడు ఒక అధికారి. అదే రాత్రి ఇద్దరు దొంగలు పడి పెరటి తలుపు పగులగొట్టి ఇంట్లో అడుగుపెట్టి నిలువునా నీరు కారిపోయారు. నేలమీద చాప పరచుకుని, పిల్లల్ని పెట్టుకుని నిద్రిస్తున్న ఆలుమగలూ, అయ్యవారి నట్టిల్లులా వున్న ఆ కొంప చూసి, నవ్వాలో ఏడ్వాలో తెలియలేదు. "నెలాఖరు. నా దగ్గర వున్నవి రూ॥ ఇరవై మాత్రమే" అని అందించిన సత్యాన్ని చూస్తూ రెండు నోట్లూ అక్కడే వదిలి వెళ్ళిపోయారు. పంచాయతీ ఆఫీసర్‌లో కనబడని రూ॥ మానవత్వం సత్యాన్ని కదిలించింది. రెండు చేతు

## రచయిత స్వపరిచయం

పర్లాకిమిడిలో పుట్టి, టెక్కలీ, విజయనగరం, పర్లాకిమిడీలలో విద్యాభ్యాసం చేసి 1954లో మద్రాసులో ఆంధ్రా ఎ.జి. ఆఫీసులో ఉద్యోగంలో చేరాను. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎ.జి. ఆఫీసులో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పని చేస్తున్నాను. తీరిక ఉన్నప్పుడు కథలూ, కవితలూ, గేయాలు వ్రాయడం, పాతకాలపు హిందీ, తెలుగు పాటలు సేకరించడం, వినడం నాకు ఇష్టం.

నా కథ 'విష వలయాలు' వెలువడ్డాక ఈ మధ్యనే వివరంగా ఆంధ్రజ్యోతి వారపత్రిక (20-2-87)లో నన్ను తెలుగువారికి పరిచయం చేసుకున్నాను.


—గిడుగు రాజేశ్వరరావు



లతో నమస్కరించాడు.

ఉన్నట్టుండి ఆ ప్రాంతం అంతా చైతన్యంతో మేల్కొంది. రెండు మూడు నెలల్లో అది కార్పొరేషన్‌లో కలిసిపోతోందన్నారు.

చకచకా అక్కడ



స్థలాలు చేతులు మారాయి. ఎన్నో ఇళ్ళు రోజుల మీద లేచాయి. సత్యం పక్కనున్న 35 నెంబర్ ప్లాటులో ఒక షెడ్ పెద్దది లేచింది. అందులోంచి ఒక పొగగొట్టం సరిగ్గా సత్యం ఇంటివేపే గురి చూపి బిగించారు. అందులో చిన్న సైజ్ మందుల కంపెనీ ఏదో నడుస్తోంది. ఘాటైన వాసన సత్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పంచాయతీకి మొరపెట్టుకున్న కాగితాలు ఏమైపోయాయో తెలియదు. అంతకన్నా పైకి పోలేని వాడు సత్యం. కోర్టులలో కూడా స్వైర విహారం చేయగలవాడు ఆ కంపెనీ యజమాని. ఇంక ఆదుకునేవాడు తన ఎడమవైపున వాల్గు స్థలాలు కొన్న బ్రహ్మానందమే అని వెళ్ళాడు సత్యం.

సత్యం మాటలు విని తేలికగా నవ్వుతూ "నా నాలుగు జాగాలూ వాడికే ఇమ్మని కాళ్ళా వేళ్ళా పడుతున్నాడు. పోనీ వాడితో ఎందుకు పేచీ. కాస్త ఎక్కువ రేటు ఇవ్వమని చెప్తాను. నీ ఇల్లు వాడికే ఇచ్చి, ప్రశాంతంగా ఇంకో చోట కట్టుకోరాదూ" అన్నాడు బ్రహ్మానందం. బరువుగా నడుస్తూ బయటకు వస్తున్న సత్యానికి అదే ఇంట్లో అడుగుపెడు తున్న భీమశంకరం, అతనితో నవ్వుకుంటూ కలిసి వస్తున్న మందుల కంపెనీవాడూ ఎదురైనారు.

ఇది విన్నాక, గతంలో ఎక్కడో చదివిన రేసు కుక్కలు పోటాడే రీతి జ్ఞాపకం వచ్చింది. తన ప్రత్యర్థుల మూతికి ఒక పత్తికాలవు కాపరిగా ఇన్నాళ్ళా ఊడిగం చేసినట్టు సత్యానికి తెలియనే తెలియదు. ఆస్తి హక్కులను రాజ్యాంగం అందరికీ కల్పించినా దానిని అరచేతిలో పెట్టుకోగలవాళ్ళు కొందరే! సత్యం అందులో లేడు. ఇలా నేను ఆలోచిస్తున్నాను. మాతిలో నుండి వచ్చినట్లు వినిపించాయి_ "నత్త బ్రతుకే నయం. దానిగూడు అదే తేలిగ్గా మోసుకు పోతుంది. స్థిరాస్తిబాధలేదు" అన్న సత్యం మాటలు. ●